## ః సుందరకాండ – సంపూర్ణ అఖండ పారాయణమ్ ః

## శ్రీ రామాష్టకమ్ – కార్యక్రమం ప్రారంభంలో ... 31.05.2021 ః

**01.** రామ రామ రామ రామ రామ రామ రామ్ ।
రామ రామ రామ రామ రామ రామ రామ్ ॥ ॥ రామ రామ ॥

**02.** భజే విశేష సుందరం సమస్త పాప ఖండనం ।
స్వభక్త చిత్త రంజనం సదైవ రామ మద్వయమ్ ॥ ॥ రామ రామ ॥

**03.** జటాకలాప శోభితం సమస్త పాప నాశకం ।
స్వభక్త భీతి భంజనం భజేహ రామ మద్వయమ్ ॥ ॥ రామ రామ ॥

**04.** నిజ స్వరూప బోధకం కృపాకరం భవాపహం ।
సమంశివం నిరంజనం భజేహ రామ మద్వయమ్ ॥ ॥ రామ రామ ॥

**05.** సహప్రపంచ కల్పితంహ్యా నామ రూప వాస్తవం ।
నిరాకృతిం నిరామయం భజేహ రామ మద్వయమ్ ॥ ॥ రామ రామ ॥

**06.** నిష్ప్రపంచ నిర్వికల్ప నిర్మలం నిరామయం ।
చిదేకరూప సంతతం భజేహ రామ మద్వయమ్ ॥ ॥ రామ రామ ॥

**07.** భవాబ్ధి పోత రూపకంహ్యశేష దేహ కల్పితం ।
గుణాకరం కృపాకరం భజేహ రామ మద్వయమ్ ॥ ॥ రామ రామ ॥

**08.** మహావాక్య బోధకైర్విరాజమాన వాక్పదై ।
పరంచ బ్రహ్మ వ్యాపకం భజేహ రామ మద్వయమ్ ॥ ॥ రామ రామ ॥

**09.** శివప్రదం సుఖప్రదం భవచ్ఛిదం భ్రమాపహం ।
విరాజమాన దేశికం భజేహ రామ మద్వయమ్ ॥ ॥ రామ రామ ॥

**10.** రామాష్టకమ్ పఠతియః సుకరమ్ సుపుణ్యమ్ ।
వ్యాసేన భాషితమిదమ్ శ్రుణుతే మనుష్యః ।

**11.** విద్యాం శ్రియమ్ విపుల సౌఖ్యమనన్త కీర్తిమ్ ।
సంప్రాప్య దేహవిలయే లభతేచ మోక్షమ్ ॥ ॥ రామ రామ ॥
॥ ఇతి శ్రీ వ్యాస విరచితమ్ శ్రీ రామాష్టకమ్ సంపూర్ణమ్ ॥

**:: సుందరకాండ – సంపూర్ణ అఖండ పారాయణమ్ ::**

**శ్రీ అన్నమాచార్య సంకీర్తన – కార్యక్రమం ముగింపులో … 31.05.2021 ::**

**01.** పల్లవి : పెరిగినాడు చూడరో పెద్ద హనుమంతుడు ।
పరగి నానా విద్యల బలవంతుడు ॥ ॥ పెరిగినాడు ॥

**02.** చరణం : రక్కసుల పాలికి రణరంగ శూరుడు ।
వెక్కసపు ఏకాంగ వీరుడు ।
దిక్కులకు సంజీవి తెచ్చిన ధీరుడు ।
అక్కజమైనట్టి ఆకారుడు ॥ ॥ పెరిగినాడు ॥

**03.** చరణం : లలిమీరిన యట్టి లావుల భీముడు ।
బలు కపికుల సార్వభౌముడు ।
నెలకొన్న లంకా నిర్ధూమధాముడు ।
తలపున శ్రీరాము నాత్మారాముడు ॥ ॥ పెరిగినాడు ॥

**04.** చరణం : దేవకార్యముల దిక్కువరేణ్యుడు ।
భావింపగల తపః ఫల పుణ్యుడు ।
శ్రీ వేంకటేశ్వర సేవాగ్రగణ్యుడు ।
సావధానుడు సర్వశరణ్యుడు ॥ ॥ పెరిగినాడు ॥